క్లుప్తంగా

కె.కొత్తవలసలో వైద్యశిబిరం

వంగర: కె.కొత్తవలస గ్రామంలో 104 వాహన సిబ్బంది మంగళవా రం వైద్యశిబిరం నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పీ వై.ప్రసాద్ 80 మందికి వివిధ వైద్య పరీక్షలు చేశారు.అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశా రు.104 డీఈఓ వై.యశోద, ఆశ వర్కర్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

వంగర: మండలకేంద్రంతో పాటు ఎం.సీతారాంపురం,మగ్గూరు,అరసాడగ్రామాల్లోని ఎరువుల దుకాణాల్లో ఏఓ తట్టికోట కన్నబాబు, డీటీ రుంకాన శ్రీనివాసరావు,ఎస్‌ఐ షేక్ శంకర్ మంగళవారం తనిఖీలు చేశారు.రికార్డుల నిర్వహణ,ఎరువుల నిల్వలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరల కంటే ఎ క్కువ ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని దుకాణాల నిర్వాహకులకు హెచ్చరించారు.

కేజీబీవీ ఎస్‌ఓకు సన్మానం



ఎస్‌ఓ రోహిణిని సన్మానిస్తున్న ఉపాధ్యాయినులు

వంగర: స్థానిక కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయానికి (కేజీబీవీ) ఇటీవల రాష్ట్రస్థాయి అవార్డు దక్కడంతో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్(ఎస్‌ఓ) బౌరోతు రోహిణి సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈనేపథ్యంలో ఎస్‌ఓను కేజీబీవీ ఉపాధ్యాయినులు, సిబ్బంది మంగళవారం సన్మానించారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



మధ్యాహ్న భోజనాలను పరిశీలిస్తున్న ఎంఈఓ త్రినాథరావు

తెర్లాం: మెనూ పాటిస్తూ విద్యార్థులకు మధ్యాహ్న భోజన భోజనం అందించాలని ఎంఈఓ త్రినాథరావు సూచించారు. అంట్లవార గ్రామ ప్రాథమిక పాఠశాలను మంగళవారం సందర్శించారు.విద్యార్థుల హాజరు, తదితర రికారులు, మధ్యాహ్నభోజనాలను పరిశీలించారు. వంట నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



ఉంగరాడమెట్టలోని ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

రేగిడి: ప్రభుత్వం నిర్దేశించిన ధరలకంటే ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత దుకాణాల యజమానులపై చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించా రు. ఉంగరాడమెట్ట, ఉణుకూరు గ్రామాల్లోని ఎరువుల దుకాణాల్లో తహసీల్దార్ కృష్ణలత, ఏఓ శ్రీనివాసరావు, ఎస్‌ఐ నీలావతి మంగళవారం తనిఖీలు నిర్వహించారు. రికార్డు లు, యూరియా, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించారు. దుకాణాల వద్ద ఎరువుల నిల్వలు, ధరల పట్టికలు ఏర్పాటు చేయాలని సూచించారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి



సచివాలయ సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎల్‌డీఓ హేమసుందర్

రాజాం సిటీ: సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని డీఎల్‌డీఓ హేమసుందర్ సూచించారు. మండలంలోని అంతకాపల్లి,రాజయ్యపేట,ఒమ్మి,గ్రాజుచీపురుపల్లి గ్రామ సచివాలయాల్లో మంగళవారం ఆయన తనిఖీ లు నిర్వహించారు.రికార్డులు పరిశీలించిన అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం సూచించిన సర్వేలను సకాలంలో పూర్తిచేయాలని చెప్పారు. స్వమిత్వ సర్వేలో భాగంగా ఒమ్మి, గ్రాజుచీపురుపల్లిలో చేపడుతున్న గ్రామకంఠం హద్దుల నిర్ధారణ, గ్రౌండ్ ట్రూతింగ్ పనులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ వి.శ్రీనివాసరావు ఉన్నారు.

స్టీల్‌ప్లాంట్‌ను దశల వారీగా విక్రయించే కుట్ర

బొబ్బిలి: విశాఖ స్టీల్‌ప్లాంట్ నిర్వహణ, ప్రైవేటీకరణ అంశాలపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా నోరు విప్పాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, జిల్లా అధికార ప్రతినిధి మువ్వల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రోజుకు 21వేల టన్నుల లిక్విడ్‌స్టీల్, పదివేల టన్నుల యుటిలిటీ స్టీల్‌ని ఉత్పత్తి చేసే ఉక్కు పరిశ్రమగా స్టీల్ ప్లాంట్ ఆసియాలోనే మొదటిదన్నారు. ఇటువంటి పరిశ్రమను దశల వారీగా విక్రయించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు.ఆర్ఐఎన్ఎల్ మీద కేంద్రం సవతితల్లి ప్రేమ చూపుతోందన్నారు. వీటన్నింటిమీద కేంద్ర ప్రభుత్వ వైఖరి ఏంటో స్పష్టంగా చెప్పాలన్నారు. వేలాది మందికి ఉపాధి చూపే స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విక్రయించేందుకు కంకణం కట్టుకుని ఆంధ్రప్రజలకు అన్యాయం చేస్తున్నాయన్నారు.

రావయ్యా.. గణపయ్యా

• తొలిపూజకు సర్వం సిద్ధం



రాజాం: పొనుగుటివలసలో ఈఫిల్ టవర్ ఆకృతిలో మంటపం



బొబ్బిలి: చీపురుపల్లి వీధిలో వెంకటేశ్వర స్వామి ఆలయ సెట్

వినాయక చవితి ఉత్సవాలకు ఊరూ వాడా సిద్ధమయ్యాయి. బుధవారం నుంచి ఉత్సవాలు ప్రారంభం కానుండడంతో తొలి పూజలు అందుకునే గణపయ్యను కొలిచేందుకు పట్టణ, పల్లె ప్రజలు అంతా సర్వం సిద్ధం చేశారు. పిల్లలు, పెద్దలు యువత ఇప్పటికే గణనాథులను కొలువుదీర్చేందుకు మంటపాలను ముస్తాబు చేశారు. ఆకర్షణీయమైన, వినూత్నంగా మంటపాల సెట్‌లను ఏర్పాటు చేసి, విద్యుత్ దీపాలతో అలంకరించారు. వినాయక విగ్రహాల తయారీ, విక్రయ కేంద్రాల నుంచి గ్రామాలకు వాహనాలపై విగ్రహాలను జై బోలో గణేష్ మారాజ్‌కీ జై అని నినాదాలు చేసుకుంటూ ఉత్సవ కమిటీ సభ్యులు మంగళవారం తరలించారు. బొబ్బిలి పట్టణంలో సుమారు 70 నుంచి 90 వరకు మంటపాలను ఏర్పాటు చేశారు.పట్టణంలోని చీపురుపల్లి వీధిలో ఏఎంసీ మాజీ చైర్మన్ పువ్వల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అధిక వ్యయంతో ఏర్పాటు చేసిన మంటపం ఆకట్టుకుంటోంది. రాజాం మున్సిపాలిటీ పరిధిలోని పొనుగుటివలస గ్రామంలో యువత ఏటా వినూత్నంగా మంటపాలు ఏర్పాటు చేస్తుంటారు. 2013 నుంచి ఇక్కడ వినూత్నంగా మంటపాలు ఏర్పాటు చేస్తూ వస్తున్నారు. 2103లో ఇండియా గేట్, 2015లో చెరువులో వారధి, 2017లో టైటానిక్ షిప్, 2020లో గోపురం, 2023లో చంద్రయాన్ ర్యాకెట్, ఇప్పుడు 50 అడుగులకుపైగా ఎత్తుతో ఈఫిల్ టవర్ ఆకృతిలో మంటపం ఏర్పాటు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



రాజాం: రాజాం పట్టణం మారుతీనగర్‌లో ఏర్పాటు చేసి భారీ మంటపం



రామభద్రపురం: మండకేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్-1లో గణనాథుని వేషధారణలో చిన్నారులు



రాజాం: రాజాం పట్టణంలోని కుమ్మరి వీధిలో వినాయక విగ్రహాల విక్రయాలు



రేగిడి: వన్నలిలో మంటపం వద్దకు గణనాథుడిని తరలిస్తున్న యువకులు



బొబ్బిలి: బొబ్బిలి పట్టణంలోని పెద్ద బజార్‌లో రద్దీ



బాడంగి: ముగడ న్యూకాలనీలో ఏర్పాటు చేసిన మంటపంలో పూజలందుకునేందుకు సిద్ధంగా గణనాథుడు



బొబ్బిలి: వినాయక విగ్రహాన్ని వాహనంలో తరలిస్తున్న యువత



రామభద్రపురం: మట్టి వినాయక ప్రతిమలను విక్రయిస్తున్న చిరు వ్యాపారి



రాజాం: మాధవబజార్‌లో గణనాథుల ప్రతిమల విక్రయాలు



రామభద్రపురం: మండల కేంద్రంలో మంటపాన్ని ముస్తాబు చేస్తున్నయువత

చేసిన సేవలే గుర్తింపునిస్తాయి



ఉపాధ్యాయుడు కృష్ణదాసును సత్కరిస్తున్న జేవీవీ, యూటీఎఫ్,గ్రీన్ బెల్ట్, రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు

బొబ్బిలి: ఉపాధ్యాయునిగా విద్యార్థులను మంచి మార్గంలో నడిపించేందుకు చేసిన కృషి, మంచి పనులు, విద్యాసేవలే వారి మనసుల్లో గుర్తుండిపోతాయని వక్తలు అన్నా రు. మండలంలోని అలజంగి సీబీఎం పాఠశాలలో మూడు దశాబ్దాల పాటు పని చేసిన ఉపాధ్యాయుడు కె.కృష్ణదాసుకు పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండ లం బక్కుపేట గ్రామానికి బదిలీ అయింది. ఈసందర్భంగా జనవిజ్ఞాన వేదిక (జేవీవీ) ,యూటీఎఫ్,గ్రీన్ బెల్ట్ అసోసియేషన్,రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ సంస్థల సభ్యులు కృష్ణదాసు మాస్టారును మంగళవారం సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా కృష్ణదాసు మాస్టారు సేవలను వక్తలు కొనియాడారు. పి.సత్యం నాయుడు, కె.విజయగౌరి,ఎస్.వి. రమణమూర్తి,వెంకటనాయుడు, లక్ష్మణరావు, ప్రసన్న కుమార్, శశిభూషణం, ఈశ్వరరావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



శంబంగి

బొబ్బిలి: నియోజకవర్గ ప్రజలకు బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శంబంగి వెంకట చిన అప్పల నాయుడు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకోవాలని కోరారు. అందరికీ ఆ గణనాథుడు ఆరోగ్యం, ఐశ్వర్యం ప్రసాదించాలని, పాడి పంటలు బాగుండాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

అందరికీ శుభాలు కలగాలి



డాక్టర్ తలే రాజేష్

రాజాం: నియోజకవర్గంలో ప్రజలు అంతా భక్తి శ్రద్ధలతో, ఆనందంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని రాజాం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ కోరారు. పట్టణంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఆ గణనాథుడు అందరికీ విఘ్నాలు తొలగించి శుభాలు కలిగేలా దీవించాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు



బూసాయవలస సచివాలయంలో గ్రామ మ్యాప్‌ను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ కిరణ్‌కుమార్

రామభద్రపురం: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డీఎల్‌పీఓ, డివిజనల్ అభివృద్ధి అధికారి ఎం.కిరణ్‌కుమార్ సచివాల య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల కేంద్రంలోని గ్రామ సచివాల యం -3 దుప్పలపూడి, బూసాయవలస సచివాలయాలను మంగళవారం ఆయన సందర్శించా రు.సచివాలయాల్లో రికార్డులను పరిశీలించిన అనంతరం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వ హించారు.స్వమిత్వ, పీ-4 సర్వేలపై ఆరా తీశారు. గ్రామాల్లో తరచూ పారిశుద్ధ్య పనులు చేయించాలని, తాగునీటి వనరులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి, క్లోరినేషన్ చేయించా లని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.అనంతరం బూసాయవలసలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీఓ వెంకటరమణ ఉన్నారు.

మంటపాల వద్ద క్యూఆర్ కోడ్ ప్రదర్శించాలి



బొబ్బిలి: ఉత్సవ కమిటీ సభ్యులకు సూచనలు చేస్తున్న సీఐ సతీష్‌కుమార్



వంగర: ఎం.సీతారాంపురం గ్రామస్తులకు సూచనలు చేస్తున్న ఎస్‌ఐ షేక్ శంకర్

బొబ్బిలి: వినాయక మంటపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో అనుమతులు తీసుకున్న తర్వాత వచ్చే క్యూఆర్ కోడ్‌ను మంటపాల వద్ద ప్రదర్శించాలని సీఐ కె.సతీష్‌కుమార్ అన్నారు. బొబ్బిలి పట్టణంలోని పలు వినాయక మంటపాలను సిబ్బందితో కలిసి మంగళవారం రాత్రి పరిశీలించారు. ఈసందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులతో ఆయన మాట్లాడుతూ కనీసం ముగ్గురు వలంటీర్లు మంటపాల వద్ద రాత్రి వేళల్లో ఉండాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మంటపాల వద్ద పేలుడు పదార్థాలు, బాణ సంచా ఉంచరాదన్నారు. లౌడ్ స్పీకర్లను ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటలలోపు మాత్రమే తక్కువ శబ్దంతో వినియోగించాలని చెప్పారు.

గొడవలకు దిగితే చర్యలు

వంగర: వినాయక చవితి ఉత్సవాలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్‌ఐ షేక్ శంకర్ సూచించారు.మండలంలోని మగ్గూరు, ఎం.సీతారాంపురం, మద్దివలస గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలకు పలు సూచనలు చేశారు. మంటపాల వద్ద, అనుపోత్సవాల్లో డీజేలు నిషేధించామని చెప్పారు. నిబంధనల అతిక్రమించినా, ఎవరైనా గొడవలకు దిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

రక్తదానం సామాజిక బాధ్యత



రక్తదాతలను అభినందిస్తున్న అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు

బాడంగి: రక్తదానం సామాజిక బాధ్యతగా భావించి ఆరోగ్యవంతులంతా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని దత్తిరాజే రు మండలం షికారుగంజికి చెందిన అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు దేవరాపు సురేష్ కోరారు. స్థానిక బంగ్లాలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయ కుమారి, ఎంఈఓ-2 రాజేశ్వరి ప్రారంభించారు. 38 మంది యువకులు రక్తదానం చేశారు. బొబ్బిలికి చెందిన బ్లడ్ బ్యాంకు సిబ్బంది దాతల నుంచి రక్తం సేకరించారు. రక్తదాతలను నిర్వాహకులు, అతిథులు అభినందించి సర్టిఫికెట్లు, మట్టి వినాయక ప్రతిమలు అందజేశారు. బొబ్బిలి బ్లడ్ బ్యాంకు మేనేజర్ పి.ఈశ్వరరావు, స్థానిక హైస్కూల్ హెచ్ఎం సత్యనారాయణ, అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ఫుడ్ ప్రాసెసింగ్ శిక్షణ



శిక్షణకు హాజరైన విద్యార్థినులు

రాజాం: మండలంలో గురవాం కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో 9, 10 తరగతి, ఇంటర్ విద్యార్థినులకు ఫుడ్ ప్రాసెసింగ్‌పై మంగళవారం శిక్షణ నిర్వ హించారు. విద్యార్థినులు చదువుతో పాటు వృత్తి విద్య కోర్సుల్లో నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు ఈశిక్షణ ఉపయోగపడుతుందని కేజీబీవీ ఎస్‌ఓ కె.సావిత్రి తెలి పారు.కేజీబీవీల్లో ఫుడ్ ప్రాసెసింగ్ కోర్సులు ప్రవేశపెట్టేందుకు విద్యాశాఖ దృష్టిసారించిందని చెప్పారు. భవిష్యత్‌లో స్కిల్ డవలప్‌మెంట్ కోర్సులు, హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులు చేసేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.ఒకేషనల్ ట్రైనర్ అర్చన శిక్షణలో భాగంగా సాండ్ విచ్ తయారీ చేసి విద్యార్థినులకు చూపించారు.

సేవాభావం అలవరుచుకోవాలి



మదర్‌థెరిసా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సాయిప్రశాంత్‌కుమార్,ఉపాధ్యాయులు

రాజాం సిటీ: విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవరుచుకోవాలని రాజాం రెడ్‌క్రాస్ అధ్యక్షుడు కొత్తా సాయిప్రశాంత్‌కుమార్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ రోడ్డు ప్రాథమిక పాఠశాలలో భారతరత్న, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరిసా జయంతి ని మంగళవారం నిర్వహించారు. ఈసంద ర్భంగా విద్యార్థులు, ఉపా ధ్యాయులతో కలిసి మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనాథలు, పేదలు, రోగులకు అమ్మగా నిలిచి, జీవితాంతం వారికి పరిచర్యలు చేసిన మహోన్నత వ్యక్తి మదర్ థెరిసా అని అన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని సేవా కార్యక్రమాలు చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. హెచ్ఎం విజయలక్ష్మి, మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్, ఉపాధ్యాయులు రమణ, కాశీనాథ్,భవానీ, లీలారాణి, రామకృష్ణ పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



రాజాం సిటీ: శ్రీకాకుళం రోడ్డులోని కల్కీ జ్యూయెలర్స్ వద్ద మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న రూరల్ సీఐ ఉపేంద్ర



రామభద్రపురం: విద్యార్థులకు విగ్రహాలను పంపిణీ చేస్తున్న యూటీఎఫ్ జిల్లా నాయకుడు ప్రసన్నకుమార్



బొబ్బిలిరూరల్: మండల పరిషత్ కార్యాలయ సిబ్బందికి విగ్రహాలు అందజేస్తున్న ఎంపీడీఓ రవికుమార్



బొబ్బిలి: మట్టి విగ్రహాల పంపిణీలో డీఎస్పీ భవ్యారెడ్డి, తదితరులు



బొబ్బిలి: పోలీస్ సిబ్బందికి విగ్రహాలు పంపిణీ చేస్తున్న బొబ్బిలి సీఐ సతీష్‌కుమార్



బొబ్బిలి: బొబ్బిలి రూరల్ సీఐ నారాయణరావుకు మట్టి ప్రతిమ అందజేస్తున్న ,రోటరీ క్లబ్ సభ్యులు

రామభద్రపురం: మట్టి వినాయక ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని యూటీఎఫ్ జిల్లా నాయకుడు ప్రసన్నకుమార్ ప్రజలను కోరారు. ముచ్చర్లవలస ప్రాథమిక పాఠశాల వద్ద విద్యార్థులు, గ్రామస్తులకు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు.

ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలి

బొబ్బిలి: శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకోవాలని డీఎస్పీ జి.భవ్యారెడ్డి సూచించారు. స్థానిక రోటరీ క్లబ్ సభ్యులు సమకూర్చిన మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు మంగళవారం పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ జిల్లా చైర్మన్ జేసీ రాజు, బొబ్బిలి అధ్యక్ష, కార్యదర్శులు శ్రీహరి, శివకాంత్ పాల్గొన్నారు.



బొబ్బిలి: పీఆర్ ఇంజినీరింగ్ ఈఈ కార్యాలయంలో మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న సామాజిక కార్యకర్త శ్రీనివాసరావు

డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వీధుల్లో కానీ, మంటపాల వద్ద కానీ డీజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బొబ్బిలి సీఐ కె.సతీష్‌కుమార్ చెప్పారు. బొబ్బిలి పోలీస్ స్టేషన్‌లో సిబ్బందికి మంగళవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఎస్‌ఐ రమేష్, ఏఎస్ఐ కొండలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రూరల్ పోలీసు స్టేషన్‌లో..

బొబ్బిలి రూరల్ పోలీసు స్టేషన్ వద్ద సీఐ నారాయణరావు,రోటరీ క్లబ్ కార్యవర్గం జె.సి.రాజు, శ్రీహరి,శివకాంత్ తదితరులు మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. అలాగే పంచాయతీరాజ్ ఈఈ కార్యాలయంలో అక్కడి ఉద్యోగి, సామాజిక కార్యకర్త చుక్క శ్రీనివాసరావు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.